చించోలి హైవే పనులు వేగవంతం చేయాలి..

నిర్వాసితులకు వెంటనే పరిహారం అందజేయాలి.. సమీక్షలో ఎక్సైజ్‌శాఖ డా.వి. శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 13 ప్రభాత వార్త: 167వజాతీయ రహదారిలో భాగంగా నిర్మిస్తున్న మహబూబ్‌నగర్ కోసిగి,చించోలి రహదారిపనులను వేగవంతంచేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ అదేశించారు. మహబూబ్‌నగర్,కోస్గి,చించోలి రహదారి పనులపై బుధవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని జిల్లాకలెక్టర్ ఛాంబంలో జాతీయ రహదారి సంస్థల అధికారులు,మున్సిపల్,రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈరహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన 596మంది బ్యాంక్ అకౌంట్‌లను రేపటిలోగా సేకరించి తక్షణమే నష్టపరిహారాన్ని వారి బ్యాంక్ ఖాతాలలో జమచేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అంతేకాక వెంటనే రహదారి పనులను ప్రారంభించి పనులు వేగవంతం చేయాల్సిందిగా ఆదే శించారు. ఈనెల 14న పాలకొండ బైపాస్ వద్ద నుండి బండమీదిపల్లి వరకు నిర్మించే రహదారి పనులను ప్రారంభించే ఏర్పాటు చేయాలని, బండ మీదిపల్లి,పాలమూరు విశ్వవిద్యాలయం, వీరన్నపేట, డంపింగ్ యార్డు, చిన్నదర్పల్లి వరకు నిర్మించే పనులను సైతం ప్రారంభించే విధంగా ఏర్పాటు చేయాల్సిందిగా జాతీయ రహదారుల వద్ద ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ రపదారికి ఇదివరకే జాతీయ రహదారి అనుసంధానంగా ఉండడం,భారత్‌మాల రహదారి అనుసంధానంగా ఉండడం, మహబూబ్‌నగర్ పట్టణం గుండా వెళ్తుండడం ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం 2 లైన్ల రహదారి మంజూరు ఉన్నందున చిన్నదర్పల్లి, హన్వాడ వరకు నాలుగు లైన్ల రహదారికి అవసర మైన నిధుల కోసం అంచనాలు రూపొందించి ప్రతి పాదనలు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. మహబూబ్‌నగర్, కోస్గి, చించోలి రహదారి నిర్మాణం సందర్భంగా చిన్నదర్పల్లి, నాయినోనిపల్లి, హన్వాడలలో ఇండ్లు, స్థలాలు, మసీదులు,దేవాలయాలు, దర్గాలు కోల్పోతున్న దృష్ట్యా జాతీయ రహదారి అధికారులు తక్షణమే ఆ గ్రామాలు సందర్శించి బాధితులతో మాట్లాడి రోడ్డు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు పనులు గురువారం నుండే ప్రారంభించాల్సిందిగా ఆయన పునరుద్ఘాటించారు. ఇంజనీరిం గ్ అధికారులతో పాటు రెవెన్యూ ఇతర

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అధికారులు మహబూబ్‌నగర్, కోస్గి, చించోలి రహదారిని సొంత పనిగా భావించి త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఈ రహదారి వివరాలను తెలియజేస్తూ 167వ జాతీయ రహదారిలో భాగంగా మహబూబ్‌నగర్, కోస్గి, చించోలి రహదారికి సంబంధించి 3ఎ నోటిఫికేషన్ ఇవ్వడం, సర్వే నిర్వహించడం జరిగిందని, 5 మండలాలలోని 17 గ్రామాల గుండా ఈ రహదారి వెళ్తుందని, నోటిఫికేషన్‌తో పాటు, డిక్లరేషన్ అవార్డు పాస్ చేయడం జరిగిందని, 44 హెక్టార్ల భూసేకరణకు ప్రతిపాదించడం జరిగిందని, 26 హెక్టార్లకు అవార్డు సైతం పాస్ చేశామని ఇందుకుగాను 178 నుండి 180 కోట్ల రూపా యలు భూసేకరణకు నష్టపరిహారంగా చెల్లించాల్సి ఉందని, జాతీయ రహదారుల సంస్థ సైతం భూసేకరణ అవార్డులను నిర్ధారించినట్లు ఆయన వెల్లడించారు. భూములు కోల్పోయిన 596 మంది రైతులకు సంబంధించి అకౌంట్ వివరాలను సేకరిస్తున్నామని, ఇప్పటివరకు 204 మంది వివరాలు సేకరించడం జరిగిందని, తక్కినవి సేకరిస్తున్నట్లు వివరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింములు, జాతీయ రహదారులు సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, డిప్యూటి ఇంజీర్ రమేష్‌బాబు, జిఎం దివాకర్‌రెడ్డి, టీం లీడర్ సీనయ్య, మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, అర్బన్ తహసిల్దార్ నాగార్జున, ఆర్ఐ చైతన్య తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

- భగ్గుమంటున్న ముదిరాజ్ బిడ్డలు...
- ఒక్క సీటు ఇయలే.. ఒక్క ఓటు వేయం...
- రైతు నోట్లో మట్టి కొట్టిన సీఎం కేసీఆర్
- కేసీఆర్ బానిసలకు గోరి కట్టింది హుజురాబాద్...
- ఓటు వేసేది సీఐలు, అధికారులు కాదు బిడ్డా...
- బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



గజ్వేల్లో కేసీఆర్‌ను బొందపెడతాం..!

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

అచ్చంపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ ప్రజలను నమ్మించి మాయ మాటలతో నట్టేట ముంచి కుటుంబ పాలన కొనసాగిస్తున్న కేసీఆర్‌పై రానున్న ఎన్నికల్లో గజ్వేల్‌లో పోటీ చేసి కేసీఆర్‌ను బొంద పెడుతామని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెలే ఈటెల రాజేందర్ హెచ్చరించారు. బుధవారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన బీజేపీ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెలే ఈటెల రాజేందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు జితేందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, ఆశ్వాత్థామ రెడ్డిలు హాజరయ్యారు. వారికి అచ్చంపేట బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సన్మానం నిర్వహించారు. అచ్చంపేట లింగాల చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కమ్యూనిటీకి ఒక్క సీటు కూడా కేటాయించకపోవడంతో తెలంగాణ ముదిరాజ్ జాతి భగ్గుమంటుందని,రానున్న ఎన్నికల్లో ఒక్క ఓటు కూడా బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయమని శపథం పలుకుతున్నారని ఆయన పేర్కొన్నారు. 20 ఏళ్లుగా వెట్టి చాకిరీ చేయించుకొని నా తమ్ముడు అని చెప్పుకొని, నాకు జీతం ఇచ్చేది ఈయననే అని, అలాంటి బిడ్డను అకారణంగా నెట్టివేసి దౌర్జన్యం చేశావని, తెలంగాణ ముదిరాజ్ జాతిపై పగ పట్టావని, ఒక్క సీటు కూడా ప్రకటించలేదని, మా మీద నమ్మకం లేని, మాకు సీటు ఇవ్వని మీ పార్టీకి ఒక్క ఓటు కూడా వేయమని ముదిరాజ్ బిడ్డలు శపథం చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అచ్చంపేట నుంచి అదిలాబాద్ వరకు, భద్రాచలం నుంచి వికరాబాద్ వరకు అన్ని జిల్లాల్లో కేసీఆర్‌కు వ్యతిరేకంగా ముదిరాజ్‌లు ఇప్పటికే ఉద్యమాలు చేస్తున్నారని, ముదిరాజ్‌లతో పెట్టుకుంటే రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌ల సత్తాను చూపించి బీఆర్ఎస్‌ను బొంద పెట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు. నాగర్‌కర్నూల్ మండలంలో నిర్మిస్తున్న ప్రాజెక్టు క్రింద 19ఎకరాల భూమి పోతుందని బొమ్మెర గ్రామంలో అల్లాజీ అనే రైతు వచ్చారని, ఎకరాకు రూ.2,04,000లు మాత్రమే అందిస్తారని, రైతు ఊసురు పోసుకుంటున్న సీఎం కేసీఆర్ రైతు ద్రోహిగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేకు బానిసలుగా ఉంటారా, రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం చేయలేరా అని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణం క్రింద భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం అందించడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని, మార్కెట్ ధరకు అనుగుణంగా డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తూ భూములను లాక్కొని రైతు నొట్లో మట్టికొట్టారని ఆయన దుయ్యబట్టారు. చనిపోయి నాలుగేళ్లు గడిచిన వితంతవు పింఛన్ రావడం లేదని, 57ఏండ్లు దాటిన వారికి ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తామని హామీ ఎందుకు నేరవేర్చడం లేదని ఆయన ప్రశ్నించారు. ఏ గ్రామానికి వెళ్లిన రాత్రి పూట కడుపునొప్పి వస్తే టాబ్లెట్ దొరకడం లేదు కానీ, అర్ధరాత్రి కూతలేస్తే మందు సీసా దొరుకుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మందుతో ముంచేసి పేద ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తూ 35 ఏండ్ల లోపు మహిళలు వితంతవులుగా మారే విధంగా మద్యం ఏరులై పారిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన దుయ్యబట్టారు. పుస్తెల తాడు కట్టడానికి కేసీఆర్ ఇచ్చే డబ్బులు రూ. 2500కోట్లు కానీ తాగించి కొంపలు కొల్లేరు చేస్తున్న డబ్బులు రూ.45వేల కోట్లు అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.10.700కోట్ల మద్యం మీద ఆదాయం వస్తే, నేడు రూ.45వేల కోట్లకు ఆదాయం చేరిందన్నారు. మాయ మాటలు చెబుతూ, దౌర్జన్యాలు చేస్తూ మళ్లీ గ్రామాల్లోకి వస్తారని, మాయమాటలతో గద్దెనెక్కాలని చూస్తున్న బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పోలీస్‌స్టేషన్లకు సీఐలు బీజేపీ కార్యకర్తలను పిలిచి ఆ పార్టీలో 20 ఏళ్లుగా పనిచేస్తున్నావు, సర్పంచ్, ఎంపీటీసీలుగా కూడా కాలేదని, బీఆర్ఎస్‌లో చేరితే అన్ని పదవులు దక్కుతాయని పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్‌హెచ్ఓ, తహసీల్దార్ కార్యకర్తల్లా పనిచేయడంతప్ప ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అభివృద్ధిని కుంటు పట్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అధికారం ఉందని, గొప్పవారని తాత్కాలికంగా మాట్లాడకపోవచ్చు కానీ సమయం వచ్చినప్పుడు మీ భరతం పడుతారని, ఓటు వేసేది సీఐలు, అధికారులు కాదని, ఓట్లు వేసేది ప్రజలేనన్నారు. మీ పదవి అమ్మ ఇవ్వదని, పైసలతో కొనలేవని, ప్రజల ఆశీర్వదాంతో వచ్చిన - మిగతా2లో..

అరుదైన మొక్కలను పరిశీలిస్తున్న కళాశాల బృందం

నల్లమల టూర్‌కు బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: జడ్చర్ల మండల కేంద్రంలోని డా.బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ, ద్వితీయ సంవత్సరం బీజెడ్‌సీ చదువుతున్న విద్యార్థులు తమ పాఠ్య ప్రణాళికలో భాగంగా బొటానికల్ టూర్‌కు వెళ్లారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతాన్ని సందర్శించారు. సుమారు 80మంది విద్యార్థులు ఉమామహేశ్వరంలోని బయోఫైట, టేరిడోఫైట మొక్కలను పరిశీలించారు. అలాగే నల్లమల అడవుల్లో పెద్ద పులి పెంపుకోసం ఏర్పాటు చేసిన గడ్డి మైదానాలను సందర్శించారు. ఈ మైదానాలు నిర్వహణ గూర్చి రవికాంత్ వివరించారు. అరుదైన అంతరించిపోతున్న మొక్కలను గూర్చి తెలుసుకున్నారు. అలాగే మద్దిమడుగు, డిండి ప్రాజెక్టులను కూడా సందర్శించారు. విద్యార్థులతోపాటు వృక్షశాస్త్ర విభాగాధిపతి శ్రీనివాసులు, సహాయాచార్యులు డా.సదాశివయ్య, పాల్గొన్నారు.

లబ్దిదారులకు కళ్యాణ చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ...

బీఆర్ఎస్‌లో చేరిన వివిధ మండలాలకు చెందిన పలు పార్టీల నాయకులు కార్యకర్తలు

వనపర్తిక్రైం, సెప్టెంబర్13,ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి నిరంజన్‌రెడ్డి అబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీఎక్సైజ్ సిఐ దామోదర్‌రెడ్డి,ఎంపిటీసీలు రాంచంద్రయ్య సాగర్,గణేష్, సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి,శ్రీధర్,సుగురు,నరసింహ,రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు..

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేవల్లి కంభాళపురం,నాగరాల,జానంపేట్,అయ్యావారి పల్లి,శాఘపూర్,రాంపూరం,రామమ్మపేట్,బుడిదపాడు,మునిగమాను దిన్నే,గ్రామాలకు చెందిన దళిత వాడల నుంచి దాదాపుగా 250 వందల మంది దళిత నాయకులు కాంగ్రెస్ బిఎస్పి,పార్టీల నాయకులు బీఆర్ఎస్ లో చేరారు.వారికిమంత్రి నిరంజన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీజేపీ టికెట్ ఎవరికో..!

వనపర్తి బీజేపీలో పెరిగిన పోటీ చేసే ఆశావహుల సంఖ్య.. టికెట్ కోసం టఫ్ ఫైట్.. అభ్యర్థుల ఎంపికపై పెరిగిన కసరత్తు

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : బీజేపీ టికెట్ కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి, పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటికే అవకాశం ఇవ్వాలంటూ ఆశావహులు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. వనపర్తి నియోజకవర్గం నుంచి 22 మందికి పైగా దరఖాస్తు చేసుకోవడం విశేషం.వీరిలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా ఉపాధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు,రిటైర్డు అడిషనల్ ఎస్పీ,నియోజకవర్గ ఇన్‌చార్జీలు, సీనియర్ లీడర్లు ఉన్నారు.వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల లిస్ట్ ను బీఆర్ఎస: ఇప్పటికే ప్రకటించింది.కాంగ్రెస్ సైతం ఆశావహుల నుంచి దరఖాస్తు స్వీకరించి అభ్యర్థుల ఎంపిక పై కసరత్తు మొదలుపెట్టింది.అయితే గత పరిస్థితులకు భిన్నంగా బీజేపీ పొందేందుకు డిమాండ్ ఏర్పడడంతో ఆశావహులు తమ స్థాయిలో టికెట్ పొందేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.క్షేత్రస్థాయిలో అభ్యర్థుల పనితీరు,ప్రజల్లో వారికి ఉన్న మద్దతు,పార్టీలో సీనియార్టీ,అంగబలంతో పాటు ఆర్థిక బలం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థిని ఎంపిక చేయనున్నారు. వీరిలో ఎవరికి టికెట్ దక్కనుందో అనే ఉత్కంఠ సర్వత్రా వ్యక్తం మవుతోంది.

బీజేపీలో పెరిగిన ఆశావహులు..

జిల్లాలోని వనపర్తి నియోజకవర్గం నుంచి 20 నుంచి 22 మంది దాక బీజేపీ టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారని సమాచారం. వనపర్తి నుంచి మాజి బీజేపీ అభ్యర్థి, న్యాయవాది మున్నూరు రవీందర్,మాజీ బీజేపీ అభ్యర్థి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ.సర్వేశ్వర్ రెడ్డి,అశ్వద్వామరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనుజ్ఞ రెడ్డి,మాజి మున్సిపల్ వైస్ చైర్మన్,జింకల కృష్ణయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీశైలం,గౌని వేమా రెడ్డితోపాటు మరికొందరు దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు.గత ఎన్నికల్లో బీజేపీ టికెట్ కోసం పోటీ తక్కువగా ఉండేది.ఎన్నికల నాటిక రాష్ట్రంలో బీజేపీ వైపు పవనాలు వీస్తే ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటే లక్ వరించే అవకాశం లేకపోలేదని ఆశలు పెరిగాయి.దీంతోనే బీజేపీ టికెట్ కు డిమాండ్ పెరిగి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారని ఆ పార్టీ నాయకులంటున్నారు.

బీజేపీకి తగ్గుతున్న ఓటు బ్యాంకు

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచే దిశగా బీజేపీ అధిష్టానం పావులు కదుపుతోంది.త్వరలో జరిగే ఎన్నికలకు పోటీ చేసే బీజేపీ అభ్యర్థులు వనపర్తి నియోజకవర్గం నుంచి ఎక్కువయ్యారు.కాగా గడిచిన ఎన్నికలతో పోలిస్తే బీజేపీ పార్టీ ఓటు బ్యాంకు తగ్గుతూ వస్తోంది.వనపర్తి నియోజకవర్గం నుంచి 1983 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్రం అభ్యర్థిగా నిల్చున్న బాలకిష్టయ్యకు 31,000 ఓట్లతో గెలుపొందగా,కాంగ్రెస్ నుంచి నిలబడిన జయరాములకు 27,110 ఓట్ల రావడంతో ఓటమి పాలయ్యారు.అయితే బీజేపీ నుంచి నిల్చున్న రావుల రవీంద్ర నాథ్ రెడ్డి 13901 న్యాయవాది మున్నూరు రవీందర్ కు 4795 ఓట్లు, 2009 లో బీజేపీ అభ్యర్థి నిలబడిన వెంకట్ రెడ్డికి 2980ఓట్లు మాత్రమే - మిగతా2లో..

విజయభేరి సభకు భారీ ఎత్తున తరలాలి..!

- 17న ఎన్నికల శంఖారావం పూరించనున్న కాంగ్రెస్

- డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జి మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: సెప్టెంబర్ 17న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన విజయభేరి సభకు పార్లమెంట్ స్థానం నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు తరలాలని మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ జంగా యాదవ్, కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా జి మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. విజయభేరి సభకు సంబంధించి మహబూబ్‌నగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు జి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ విజయభేరి సభ ద్వారా తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ - మిగతా2లో..

అసైన్డ్ భూములను కబ్జా చేసిన నాయకులకు బుద్ధి చెప్పాలి

తిరగబడదాం తరిమికొడదాం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్, జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ

ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

డిసిసి జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి

కాలనీలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : కేంద్రంలో బిజెపి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న దోపిడీ, అరాచక పాలనతో ప్రజలకు అందాల్సిన సంక్షేమం దుర్వినియోగం అవుతుందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు డిసిసి జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తిరగబడదాం తరిమికొడదాం కార్యక్రమంలో ముఖ్య అతిథులు జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్‌లు హాజరై గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ నుంచి భారీ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కాలనీలోని ఇంటింటికి తిరిగి బిజెపి, బిఆర్ఎస్ అవినీతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటివరకు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు ఇచ్చిన హామీలకు కొదవలేదు. అమలు చేయడంలో శూన్యం అన్నారు.అసైన్డ్ భూములను కబ్జా చేసుకోవడం తప్ప ఏం చేశారని డబుల్ బెడ్, దళితులకు మూడు ఎకరాల భూమి, రుణమాఫీ, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇచ్చింది లేదు కాని దళిత, బిసి, మైనార్టీ బండ్‌లలో కమిషన్ల దందా చేసిండ్రు తప్ప నిరుపేద కుటుంబాలకు అందలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ, 500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత వైద్యం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని సరితమ్మ అన్నారు. ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ అరాచక ప్రభుత్వంపై తిరగబడదాం, తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని రావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరం కలిసి మెలిసి పార్టీ గెలుపు కోసం పని చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గంజిపేట శంకర్, పట్టణ అధ్యక్షుడు ఇసాక్, బుజ్జెమ్మ కురువ విజయ్‌కుమార్, నల్లారెడ్డి, అమర వాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, ముక్రం, మజీద్,దినేష్, గట్టు కృష్ణమూర్తి, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఇలియాజ్, జహంగీర్, దిలీప్, పాష, అలెగ్జాండర్, శివరాజు, కిపాయత్, జమాల్, శ్రీకాంత్‌గౌడ్, వెంకటన్న,గౌస్, భాషా, ఆనంద్, రఘునాయుడు, కౌసర్ విద్యార్థి నాయకుడు వెంకటేష్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం నిరుపేదలకు వరం...

మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి:ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,సెప్టెంబర్13 ప్రభాతవార్త: కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం నిరుపేదలకు వరమని, మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషిచేస్తుందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరంతరం కొనసాగిస్తున్న కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకంలో భాగంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సంబంధించి మొత్తం 96మంది లబ్ధి దారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. అలాగే 106 మంది లబ్దిదారులకు రూ.66లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.1,00,116వేల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి - మిగతా2లో..

పండుగలు ప్రశాంత వాతావరణలో జరుపుకోవాలి..

- పీస్ కమిటీ సమావేశంలో ఎస్పీ నరసింహ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: ఈ నెల18న వినాయక చవితి, 28న మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు ఉన్నందునా పండుగలు సామరస్యంగా నిర్వహించుకోవాలని ఎస్పీ నరసింహ కోరారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆల్మాస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉత్సవ కమిటీ సభ్యులు, మరియు మత పెద్దలతో నిర్వహించిన పీస్‌కమిటీ సమావేశానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పండుగ జరిగేలా మత పెద్దలు సహకరించాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తగినజాగ్రత్తలు పాటించాలన్నారు.నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకోవాలన్నారు. వినాయక - మిగతా2లో..

హాజరైన ఉత్సవ కమిటీ

రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన మేళలో ..

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో బుధవారం రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన సాంస్కృతి మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ బచ్చు రామకృష్ణ పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన గణిత మేళాను తిలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి మేళా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థులకు ఎంతగానో ఇలాంటి మేళాలు ఉపయోగపడుతాయన్నారు. అనంతరం శిశు మందిర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీ బచ్చు రామృష్ణను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్‌నాయకులు, మాజీఎంపీటీసీ చిందం కృష్ణయ్య, నకరికంటి శ్రీనివాస్, వేణుగోపాలాచారి, తంబా లుయాదవ్, వెంకటరమణ, కుమారస్వామి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, వెల్దండ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు రామకృష్ణను సన్మానిస్తున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

డిగ్రీలో చేరాలనుకునే వారికి చివరి అవకాశం..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్13 ప్రభాతవార్త: డిగ్రీకోర్సుల్లో అడ్మిషన్లకు చివరి అవకాశంగా మరోసారి అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గడువు పొడిగించింది. ఇంటర్ లేదా ఐటీఐ లేదా ఏదేని రెండేళ్ల డిప్లమాకోర్సు పూర్తిచేసిన వారు డిగ్రీ అడ్మిషన్ పొందుటకు సెప్టెంబర్ 30వరకు గడువు పొడిగించబడిందని నాగర్‌కర్నూల్ అంబేద్కర్ స్టడీ సెంటర్ సమన్వయ కర్త వర్కాల శ్రీనివాసులు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని యువతీ, యువకులు, గృహిణిలు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకొని ఇంటి నుంచే చదివి డిగ్రీ విద్యను పూర్తి చేయవచ్చునన్నారు. ప్రస్తుతం కాలంలో డిగ్రీ విద్య చాలా అవసరమని, అంబేద్కర్ సార్వత్రిక విద్య రెగ్యులరైజ్ డిగ్రీవిద్యతో సమానమన్నారు. మరింత సమాచారం కోసం 7382929979 నెంబరును సంప్రదించాలన్నారు.

అయుష్మాన్ భవన్‌తో రోగులకు ఎంతో మేలు...

కల్వకుర్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: అయుష్మాన్ భవన్ కార్యక్రమంతో రోగులకు ఎంతో మేలు చేకూరుతోందని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రతిష్టాత్మకమైన అయుష్మాన్ భవన్ కార్యక్రమాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 12 గంటలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఆన్‌లైన్‌లో కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో ఆసుపతి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం, ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో పాటు ప్రజా ప్రతినిధులు తిలకించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించేటటువంటి వైద్యం, వైద్య పరీక్షలు మరియు ఇతర సేవలు అన్ని కూడా డిజిటల్ ఆన్‌లైన్ ద్వారానే నిర్వహించాలని, అంతే కాకుండా దేశం మొత్తం ఎక్కడికి వెళ్లిన డిజిటల్ ఐడీ ఉంటే ప్రభుత్వాసుపత్రుల్లో గతంలో ఆ రోగుల వివరాలు తెలుపుబడుతాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బావండ్ల మధు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, వైద్యులు విజయ్‌కుమార్, యశోదభాయి, స్వర్ణలత, తదితరులు ఉన్నారు.

ఆశా కార్యకర్తల సమ్మె నోటీస్ అందజేత...

కల్వకుర్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 25 నుం చి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న తెలిపారు. కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ కల్వకుర్తి సూపరింటెం డెంట్ శివరాంకు ఆశా కార్యకర్తల సమ్మె నోటీసును బుధవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నెలకు 24వేల గౌరవ వేతనం అందించాలని, పారితోషికం లేని పనులు చేయించారని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పెడింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమండ్ చేశారు. గత నెల రోజులుగా కలెక్టర్ కార్యాల యం ముందు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముందు ధర్నాలు చేసిన ఫలం లేకపోయిందని, చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడితే ఎక్కడికక్కడ పోలీసులను పెట్టి అరెస్ట్‌లు చేయిస్తున్నారని తెలిపారు. అందుకే నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశాలు వలియా, విద్యారాణి, యాదమ్మ, రత్న తదితరులు ఉన్నారు.

క్లాస్‌మెట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం...

కల్వకుర్తి, సెప్టెంబర్13 ప్రభాతవార్త: కల్వకుర్తి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో డివిజన్‌లోని వివిధ మండలాల నుంచి 10మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఊర్కొండ మండలం మాధారం గ్రామజీహెచ్ఎం, క్లాస్‌మెట్ క్లబ్ జిల్లా కార్యదర్శి వెంకటరమణ సన్మానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని, ఉపాధ్యాయులందరు కష్టపడి విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శోభన్‌బాబు, సాయిరమేష్, శ్రీనయ్య, ఎన్‌పీ.వెంకటయ్య, నెహ్రూప్రసాద్, పి.రాజేందర్, డి.లక్ష్మీ, హరిప్రసాద్, స్వప్నలను సన్మానించారు. కార్యక్రమంలో క్లాస్‌మెట్ క్లబ్ డివిజన్ అధ్యక్షులు బాదం రాఘవేందర్, జిల్లా కార్యదర్శులు లక్ష్మీ నరసింహరావు, శోభన్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి, డివిజన్ కోశాధికారి రాజేందర్, సభ్యులు కిషన్, ప్రసన్న, నరేష్ తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్‌తో బీజేపీ నేతల భేటీ...

కల్వకుర్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గం నుంచి అధికార పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అధికార పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు కేటాయించారు. ఈ నేపథ్యంలోనే గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్న మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్‌ను ఆయన స్వగృహంలోనే బుధవారం బీజేపీ ముఖ్య నేతలు కలిశారు. బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు జితేందర్‌రెడ్డి, రాష్ట్ర నేతలు ఆచారి, అశ్వత్థామరెడ్డిలు భేటీ అయ్యారు. వారు అక్కడే అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆయా పార్టీల పరిస్థితులపై వారు ఆయనతో మాట్లాడినట్లు సమాచారం. కాగా త్వరలోనే మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ భారతీయ జనతా పార్టీలో చేరే అవకాశం ఉంది.

జిఓ 25 నిబంధన ప్రకారం గృహలక్ష్మి పథకం అమలు చేయాలి

మక్తల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : ఇటీవల ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకం మక్తల్ మున్సిపాలిటి పరిధిలోని 1783 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 907 మందికి ప్రభుత్వఅధికారులు ఎలిజిబుల్‌లిస్టును రెడి చేశారు. అందులో జిఓనంబర్25 నిబంధనలు విరుద్ధగా నిజమైన లబ్దిదారులను గుర్తించకుండా ప్రస్తుతం ఉన్న ఇల్లు వారికి ఎలిజిబుల్ లిస్టులో పేరు పొందుపరచడం జరిగింది. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా నా చేతుల్లో ఏమి లేదని చెప్పడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన ప్రకారం ఏ ప్రభుత్వం స్కీం లబ్ది చేకూరనటువంటి నిజమైన లబ్దిదారులను గుర్తించి ఎస్సీలకు 20 శాతం ఎస్టీలకు 10 శాతం మైనార్టీ, బిసిలకు 50 శాతం మిగతా ఆర్థికంగా వెనుకబడిన వారికి 20 శాతం కేటాయించాలని మక్తల్ బిజెవైఎం శాఖ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గార్లపల్లి రాజాగౌడ్, సత్యారెడ్డి, అంజి, అశోక్, నరేష్ పాల్గొన్నారు.

సర్పంచ్‌లపై సస్పెన్షన్ కాదు.. మంత్రి అవినీతిపై విచారణ జరపాలి..

వనపర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేసే వరకు విశ్రమించబోము

ఏదుల రిజర్వాయర్ తో వనపర్తికి చుక్క నీరు రాదు

ఈ నెల 16,17,18 తేదీల్లో తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ సభకు జనం బాగా తరలి రావాలి

వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మేఘారెడ్డి

వనపర్తిప్రతినిధి, సెప్టెంబర్13, ప్రభాతవార్త: బలహీన వర్గాలకు చెందిన సర్పంచ్‌లపై సస్పెన్షన్ వేటువేయడం కంటే. మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి ఆస్తులపై విచారణ జరపాలని వనపర్తినియోజకవర్గ నేత, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మేఘారెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం వనపర్తిజిల్లా కేంద్రంలోని నందిహిల్స్‌లో గల తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారే. వనపర్తి నియోజకవర్గంలో మంత్రి నిరంజన్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు చేయడం, బడుగు బలహీన వర్గాలకు చెందిన సర్పంచులపై అధికారుల చేత సస్పెన్షన్ చేయిస్తూ వారి ఆత్మ గౌరవాన్ని అవమానిస్తున్నాడని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో సర్పంచులు తమ భార్యల పుసైల తాళ్లు, ఇతర బంగారు నగలు కుదువ పెట్టి పనులు చేస్తే, రాజకీయ కారణాలతో సర్పంచులను సస్పెన్షన్ చేసి మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందు తన ఆస్తులు ఏంటో నియోజకవర్గ ప్రజలకు అంతా తెలుసనని, ఇప్పుడు ఆయన అవినీతి ఆస్తులు ఏంటో నియోజకవర్గ ప్రజలకు అంతా తెలుసనని, ఇప్పుడు ఆయన అవినీతి ఆస్తులు రూ.వేల కోట్లకు చేరాయ విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆత్మీయ సమ్మేళనాల పేరిట మద్యం, మటన్ భోజనాలు వడ్డించి ప్రజలకు ప్రలోక పెట్టే చర్యలకు శ్రీకారం చుట్టాడని తెలిపారు. గొర్రెల పంపిణీలో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ఇటీవల వాట్సాప్ లో ఒక వీడియో చక్కర్లు కొడుతుందని గుర్తు చేశారు. దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధుల పేరిట ప్రొసీడింగ్స్ ఇవ్వడం కాకుండా, గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఏదుల రిజర్వాయర్ ను పర్యాటక కేంద్రంగా మలిచి దాని నుంచి వనపర్తికి చుక్క నీరు రాకపోయినా, ఇక్కడ నుంచి వివిధ వర్గాల వారిని అక్కడికి పంపి ఓట్ల వ్యభిచారిగా మారిపోయాడని అభివర్ణించారు. ఆత్మగౌరవం కోసం మంత్రి పై తిరుగుబాటు చేసి ప్రజల్లోకి వచ్చామని, మంత్రిని వచ్చే ఎన్నికల్లో ఓడించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఖాళీ చేయించే వరకు విశ్రమించబోమని హెచ్చరించారు. ఈ నెల 16,17,18 తేదీలలో తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ విజయ బేరి మహాసభకు 10 నుంచి 15 వేల మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, కౌన్సిలర్లు బ్రహ్మం చారి, బండారు రాధాకృష్ణ, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, నాయకులు రేవల్లి కేశవులు, పెద్దమందడి సర్పంచ్ వెంకట స్వామి సాగర్, సత్యశీలారెడ్డి, సాయి చరణ్ రెడ్డి, గట్ల ఖానాపూర్ ఎంపీటీసీ దామోదర్, జగతి పల్లి గట్టు యాదవ్, ఉమ్మల రాములు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో కేసీఆర్‌ను బొంద పెడుతాం...

మొదటి పేజీ తరువాయి భాగం..

విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు. బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 57 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తుందని, ఒకే ఇంట్లో ఇద్దరు భార్య భర్తలు ఉన్న వారికి పెన్షన్ కల్పిస్తామని, రైతు పండించిన పంటలను కిలో తరుగు లేకుండా ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. కేసీఆర్ మాటల్లోనే బంగారు తెలంగాణ కనిపిస్తుంది కానీ ఆచరణలో కాదని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించి ఆగం చేశారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి గ్రామ పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి, పేద ప్రజలకు అందిస్తున్న 5 కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నవేనని, మోడీ ఏ నాడు కూడా చెప్పుకోలేదని, ప్రజా సేవకుడని మోడీ చెబుతుంటే... కేసీఆర్ మాత్రం అన్ని నేనే ఇచ్చానని చెప్పుకుంటూ మోడీ 140 కోట్ల మందికి సేవకుడని చెబుతుంటే.. ప్రభుత్వం ఖర్చు పెడుతున్న ప్రతి పైసా ప్రజల రక్తాన్ని చెమటగా మార్చి కడుతున్న ట్యాక్స్‌లు మాత్రమేనని, కేసీఆర్ మాత్రం పెన్షన్ ఇచ్చి పెద్ద కొడుకు అని, కళ్యాణలక్ష్మి ఇచ్చి మేనమామ అని ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప ఇచ్చే ప్రతి పైస మన పైసలనే విషయాన్ని మరిచిపోవద్దని, సీఎం కేసీఆర్ ఆస్తులు అమ్మి ఖర్చు చేస్తున్న డబ్బులు కాదన్నారు. ప్రధాని మోడీకి కొడుకు, కూతురు ఎవ్వరు లేరని, 140 కోట్ల ప్రజలే నా కుటుంబమని భావిస్తూ పాలన కొనసాగిస్తున్నారని, బీజేపీ పార్టీలో ముఖ్యమంత్రులు, మంత్రులెవ్వరు అయిన భార్యలకు, కుమారులకు ఇచ్చేది లేదని చెబుతుంటే తెలంగాణలో మాత్రం సీఎం కేసీఆర్ కొడుకుకు, కూతురుకు, అల్లుడుకు, సడ్డకొడి కొడుకులకు పదవులను అప్పగించి కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీని అటకులు బుక్కి నడిపించానని చెప్పిన సీఎం కేసీఆర్‌కు హుజురాబాద్ ఎన్నికల్లో ఖర్చు పెట్టిన రూ.600 కోట్ల ఎక్కడి నుంచి వచ్చాయనే దమ్ము ఉందా అని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్‌లో దళితుల మీద ప్రేమతో దళితబంధు ఇవ్వలేదని, మునుగోడులో గిరిజనుల మీద ప్రేమతో గిరిజన బంధు పథకం ప్రవేశ పెట్టలేదని, వారి ఓట్ల కోసం మాత్రమే పథకాలను ప్రవేశ పెట్టి అమలుకు నోచుకొని పథకాలను ప్రవేశ పెట్టి దళిత గిరిజనులను చిందరవందర చేస్తున్నారన్నారు. గెస్ట్ లెక్చరర్లకు సంవత్సరం పాటు కాకుండా 6 నెలల పాటు జీతం ఇస్తున్నారని, 12 నెలల జీతం ఇవ్వాలని అసెంబ్లీలో కోరిన సీఎం స్పందించడం లేదని ఆయన విమర్శించారు. కేసీఆర్ రానున్న ఎన్నికల్లో మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు, కుతంత్రాలు పన్ని ప్రజల్లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని, ఈ సారి రాష్ట్ర ప్రజలు కేసీఆర్ మాయ మాటలను తిప్పి కొట్టి బీఆర్ఎస్ పార్టీ అరచాకాలను అంతమొందించేందుకు సిద్ధమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రేణయ్య, శ్రీకాంత్ భీమా, సతీష్ మాదిగ, బల్మూర్ జానకి, ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ప్రాధాన్యత కల్పించాలని ఈటెలకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన పండగలను ప్రశాంతంగా నిర్వహించుకునే కలిసి కట్టుగా మన జిల్లాకు సొంతమని, రానున్న వినాయక చవితి ఉత్సవాలను నిర్విఘ్నంగా జరుపుకోవడంలో ఉత్సవ కమిటిలు, యువజన సంఘాలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కె. సృజన ప్రజలకు సూచించారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా మండపాల నిర్వాహకులు పాటించాల్సిన నియమ నిబంధనలు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ సంవత్సరం వినాయక చవితి 18వ తేదీ నుండి విగ్రహాల స్థాపనతో ప్రారంభమై 28వ తేదీన నిమజ్జనంతో ముగుస్తుంది. ఈపండగను జరుపుకొనే సందర్భంగా సమస్త ప్రజల శాంతి భద్రతలు, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విగ్రహ మండప నిర్వాహకులు అందరు కూడా తమ తమ వినాయక మండలి కార్యనిర్వాక బృందం వివరాలు కింద తెలుపబడిన వెబ్‌సైట్ లింక్‌ను ఉపయోగించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ విషయంలో జిల్లాలోని అన్నిపోలీస్ స్టేషన్‌ల సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియలో మీకు సహకరించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు. తమ తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ సిబ్బంది సహాయ సహకారాలతో వినాయక మండలి కార్యనిర్వాహక బృందం వివరాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

జిల్లా ఎస్పీ సృజన

బీజేపీ టికెట్ ఎవరికో..!

మొదటిపేజీ తరువాయి భాగం..

వచ్చాయి. దేశంలో మోడీ వానా నడిచిన వనపర్తి నియోజకవర్గంలో 2018ఎన్నికల్లో ఓఎన్ఆర్ఐ కొత్త అమరేందర్‌రెడ్డికి కేవలం 3168సారి రాష్ట్రంలో బీజేపీవైపు గాలివీస్తుండడంతో చాలామందిఆశవహులు టికెట్‌కోసం దరఖాస్తు చేసుకున్నారు.

ఈ సారైనా అభ్యర్థికి మద్దతు నిలుస్తారా..

గత 2018ఎన్నికల్లో అధికారపార్టీఅభ్యర్థిగా నిలబడిన సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి 50వేలఓట్లమెజారిటీతో గెలుపొందారు. కానీ బీజేపీకి మాత్రం 3168ఓట్లు మాత్రమే వచ్చాయి. నియోజకవర్గంలో 10వేలమంది ఉన్న బీజేపీకార్యకర్తలు కూడా ఓటువేసేందుకు ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. పార్టీలో వర్గపోరు వల్ల నిలబడిన అభ్యర్థికి మద్దతు తెలుపక పోవడంతోనే ఓటుబ్యాంకు తగ్గుతూ వస్తున్నట్లు పార్టీలో చర్చించుకుంటున్నారు. ఏదేమైనప్పటికి ఎవరికి టికెట్ వచ్చి నా టికెట్ దక్కని ఆశావహులు అభ్యర్థికి మద్దతుగా నిలుస్తారా లేదా ఇతర పార్టీలకు జారుకుంటారా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం నిరుపేదలకు వరం...

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుం దని, మహిళలకోసం ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ఉపయోగించుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. మహిళల రక్షణ కోసం షీ టీం, గర్భిణీ స్త్రీ, చిన్నారుల ఆరోగ్యం కోసం ఆరోగ్య లక్ష్మి పథకం, బాలింతల చిన్నారుల కోసం కేసీఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్స్‌లాంటి పథకాలను ప్రవేశ పెట్టారని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్ వం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా ఈనెల 16న కొల్లాపూర్‌లో నిర్వహించే సీఎం కేసీఆర్ భారీ బహిసంగ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభం సందర్భంగా అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్, వైస్ చైర్మన్ బాబురావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పండుగలు ప్రశాంత వాతావరణలో జరుపుకోవాలి..

మొదటి పేజీ తరువాయి భాగం..

ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వహకులు అందరూ బృందం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఈనెల18లోపు పూర్తి చేయాలన్నారు. కావునా తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ సిబ్బంది సహాయ సహకారాలతో వివరాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఏడీ విద్యుత్ శాఖ అధికారులు, డీఎస్పీ మహేశ్, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్లు సైదులు, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, అర్బన్ తాసిల్దార్ నాగార్జున పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల పాత్ర కీలకం..

మొదటిపేజీ తరువాయి భాగం..

అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనాభా, లింగ నిష్పత్తి ప్రకారంగా ఓటరునిష్పత్తి పెంచేలా కృషిచేయాలని, మహిళా ఓటర్ల సంఖ్య పెంచేవిధంగా తగుచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నూతన ఓటరునమోదు, ఓటర్ల జాబితాలో సవరణల కొరకు ఫారం 6,7,8 ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భారత ఎన్నికల సం ఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని, వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. తహసిల్దార్‌లు వారి పరిధిలోని బూత్‌స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి దరఖాస్తులు స్వీకరించేలా పర్యవేక్షించాలని, ఫొటో ఓటరు జాబితాలో ఫొటో పోలిక ఓటర్లను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. సమావేశాలలో తహసిల్దార్‌లు, గిర్దావర్లు, సూపర్‌వైజర్లు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సమరశంఖారావం పూరిస్తుందన్నారు.

విజయభేరి సభకు భారీ ఎత్తున తరలాలి..!

మొదటిపేజీ తరువాయి భాగం..

పార్టీ అవినీతి అరాచక పాలనకు చమరగీతం పాడేందుకు ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సభకు కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున తరలాలని , కనీవినీ ఎరుగని రీతిలో నాయకులు, పార్టీ అభిమానులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు టీపీసీసీ నాయకులు ఎర్రశేఖర్, వినోద్, కాటం ప్రదీప్ ఎన్‌పీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి రూ.1లక్ష విరాళం

వెల్దండ, సెప్టెంబర్13 ప్రభాతవార్త: వెల్దండ మండలం సిలోనిబావితాండ పరిధిలోని పోచమ్మతాండలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి సింగిల్‌విండో వైస్ చైర్మన్ వావిళ్ల సంజీవ్‌కుమార్ యాదవ్ రూ.1లక్ష విరాళాన్ని బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, పోతేపల్లి గ్రామ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మల చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, సర్పంచ్ రామకృష్ణ, నాయకులు లక్ష్మణ్, రవి, తుకారంతో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

నాటకాలను ప్రొత్సహించి వాటిని కాపాడుకుందాం...

కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: నాటకాలను ప్రొత్సహించి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డ

అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టిన అధికారులపై కేసులు నమోదు చేయాలి

అమరచింత సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: అంగన్వాడి టీచర్లకు కనీస వేతనంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈ నెల 11 నుండి సమ్మె చేస్తున్న సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి.సమ్మె సందర్భంగా మూత పడిన అంగన్వాడి కేంద్రాలు మూతపడ్డాయి.సమ్మె సందర్భంగా మూతపడిన అంగన్వాడి కేంద్రాలను అధికారులు బలవంతంగా తాళాలు పగలగొట్టి సమ్మెను విచ్ఛిన్నం కేంద్రాలను అధికారులు బలవంతంగా తాళాలు పగలగొట్టి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్లకు,హెల్పర్లకు కీనస వేతనం తో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని న్యాయమైన పోరాటం చేస్తుంటే ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ఉద్యోగాలు తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం అవివేకమని కార్మికులహక్కులను రాష్ట్రప్రభుత్వం పూర్తిగా హరిస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సామరస్యంగా యూనియన్లతో చర్చలు జరిపి సమ్మెను విరివింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర మంత్రి సత్యవతి ఇచ్చిన హామీలను మళ్లీ చెప్పడం విడ్డూరంగా ఉందని తక్షణమే ప్రభుత్వం అంగన్వాడి టీచర్ లను,హెల్పర్లకు కనీస వేతనం ,ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని లేనిచో ఉద్యమం కొనసాగుతుందని ఆయన తెలిపారు.అలాగే అధికారులు అంగన్వాడి కేంద్రాలలో దౌర్జన్యాంగాతాళాలు పగలగొట్టి ఇతర హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నాగేంద్రమ్మ,రాధా,రేణుకలత, పరిమళ,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

అమృత కలశయాత్ర కార్యక్రమం

ఖిల్లాఘనపురం,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: ఖిల్లా ఘనపూర్ మండల పరిధిలోని మామిడి మాడ గ్రామంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి,బీజేపీ మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ భద్రయ్య ఆధ్వర్యంలో బుధ వారం మేరీ మట్టి మేరీ దేశ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి మట్టిని సేకరించే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి యువ మోర్చ జిల్లా అధ్య క్షులు అనుజ్ఞ రెడ్డి అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ మేరీ మట్టి మెరుదేశ్ కార్యక్రమం ద్వారా స్వాతంత్ర సమరయోధులను,మన గ్రామం లోని పోలీసు అమరవీరులను,అమర సైనికులను,స్మరించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు పూర్తి దేశ భక్తి తో చేస్తున్న కార్యక్రమం ప్రజల నుండి అనూ హ్య స్పందన వస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బుచ్చిబాబు గౌడ్,ఆంజనేయులు,శివ శంకర్ సత్యనారాయణ గోపాల్ రెడ్డి ఈదమ్మదేవమని నిరంజన్ శంకర్ తిరుపతయ్య,కేశన్న తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

పెబ్బేరు,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రానికి చెందిన మాజీ వార్డు మెంబర్ ధర్మకారి భగవన్ జి(65)బుధవారం గుండెపోటుతో మరణించారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డికు అత్యంత సన్నిహితుడు కావండతో విషయం వెంటనే మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శించి దహన సంస్కారం నిమిత్తం అయిదు వేల రూపాయలను అందించారు.రోడ్ల విస్తరణ భాగంగా ధర్మకారి భగవాన్ ఇల్లు కోల్పోవడం జరిగిందని మంత్రి దృష్టికి తీసుకెళ్లి డబల్ బెడ్ రూమ్ ఇలఉ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ఎంఐఎం మండల అధ్యక్షుడు ఆఫ్రోజ్,ఉపాధ్యక్షుడు జాకీర్ లు మృతునికి నివా ళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్య క్రమంలో మున్సిపల్ కోఆప్షన్ ఐజాక్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి,మేకల ఎల్లయ్య,శివప్రసాద్ గౌడ్,అరిఫ్,ముస్తాన్,అమెర్ పాల్గొన్నారు.

పోచ రవీందర్‌రెడ్డికి ఘన సన్మానం

వనపర్తి క్రైం,సెప్టెంబర్13,ప్రభాతవార్త: గోవా రాష్ట్రంలోని రాయల్ ఆర్కిడ్ బీచ్ రిసార్ట్స్,స్యాల్ సెట్ లో నిర్వహించిన కార్యక్రమంలో పోచ రవీందర్ రెడ్డి చేసిన సామాజిక సేవలను గుర్తించిన కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధా నం చేసింది.డాక్టరేట్ పొందిన పోచ రవీందర్ రెడ్డిని బుధవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము నేతృత్వంలో పలువురు నాయకులు శాలువా. పూల మాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ గత 25 ఏండ్లగా ఆయన చేపడుతున్న సామాజిక సేవా కార్యక్ర మాలు, 82సార్లు రక్తదానం చేసి పలువురి ప్రాణనాలకు ఆయువుగా నిలిచారని కొనియాడారు. ఈకార్యక్రమంలో బీజేపీనాయకులుతిరుపతయ్య,రామ్‌రెడ్డి,ప్రజావాగ్గేయ కారుడు రాజారాం ప్రకాష్,గౌరెడ్డి కోటేశ్వర్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

మృతుని కుటుంబానికి సిజేఆర్ ఆర్థిక సాయం

పానగల్,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: మండల పరిధిలోని కేతేపల్లి గ్రామానికి చెందిన కేతూరి చిన్న ఈరయ్య అనారోగ్యకారణంతో మరణించగా విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్య లు చింతలపల్లి జగదీశ్వర్ రావు చిన్న ఈరయ్య మృతి పట్ల ప్రగాఢ పంతాపం తెలియజేస్తూ,వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మండ ల కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుసిరెడ్డిపల్లి కృష్ణ,పాన్ గల్ ఎస్సి సెల్ అధ్యక్షులు భూతగాళ్ళ స్వామి,పాన్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాన్‌గల్ మాజీ సర్పంచ్ ఆది చంద్రయ్య,శాఖాపూర్ సుధాకర్ యాదవ్ యువ నాయకులు హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఓబిసి దేవరకద్ర మండలధ్యక్షుడిగా గోపాల్ నియామకం

దేవరకద్ర,సెప్టెంబరు13 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం కాంగ్రెస్ ఓబిసి మండలధ్యక్షుడిగా చిన్నరాజమూర్ గ్రామానికి చెందిన వి.గోపాల్‌నునియమిం చారు. చిన్నరాజమూర్ గ్రామానికి చెందిన గోపాల్ పార్టీ కార్యక్రమాలలో చాలా చురకుగా పాల్గొంటున్నారు.దీంతో ఆయనకు ఈ పదవి వరించింది.ఈ మేరకు దేవరకద్ర మండలం కాంగ్రెస్ ఓబిసి మండలధ్యక్షుడిగా గోపాల్‌ను నియమిస్తూ టీపీసీసీ ఓబిసి రాష్ట్ర చైర్మెన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుడు కే.రాజాబాలచంద్రరావు ఉత్తర్వులను విడుదల చేశారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ తనపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు పాటుపడుతానన్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు తనకు సంపూర్ణ సహకారం అందించాలన్నారు.పార్టీ అదిష్టానం నాయకులకు గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

పాలమూరుపై ప్రతిపక్షాలవి అసత్య ఆరోపణలు

- 16న సీఎం చేతులమీదుగా మొదటిలిఫ్ట్ ప్రారంభం - ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబర్ 13,ప్రభాతవార్తః పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయిందని ఎక్కడా చెప్పలేదని, మొత్తం 31 మోటార్లలో మొదటి సీఎం కేసీఆర్ ఈనెల16న ప్రారంభించనున్నట్లు చెప్పారు. బుధవారం జడ్చర్ల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజాపూర్ మండలం సేవ్యాతండాకుచెందిన 100మందికిపైగా తండావాసులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. దీంతో సేవా తండాలో బీఆర్ఎస్ ఖాతాలో చేరినట్లైంది. అనంతరం జడ్చర్ల తీపీ మేస్త్రీల సంఘం నుంచి 80మది, పాతబజార్ నుంచి 20మంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలను చేరవేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు రంగారెడ్డి పథకం పూర్తి కావడం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టం లేదని, ప్రాజెక్టు పూర్తయితే తమకు పుట్టగతులుండవని గ్రహించి ప్రాజెక్టును ఆపేందుకు కేసులు వేసిన చరిత్ర కాంగ్రెస్ నాయకులదని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో 9టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉన్న జూరాల ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఎన్ని ఏండ్లు పట్టిందో కాంగ్రెస్ నాయకులుచెప్పాలన్నారు. పాలమూరు ప్రాజెక్టుతో సాగునీట, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. అనంతరం 150 మందికి షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెలిపల్లి లక్ష్మీరవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, సర్పంచులసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్ ,వైస్ చైర్‌పర్సన్ సారికారామ్మోహన్, కౌన్సిలర్లు సతీష్, చైతన్యచౌహాన్, రమేశ్, మహేశ్, తాసిల్దార్ శ్రీనివాసులు, డీటీ రాజీవ్‌రెడ్డి, ఆర్ఐ రఘు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు

కెటిదొడ్డి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: బుధవారం ఉదయం మండల కేంద్రంలో మధ్యా హ్నం కొండాపురం గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూజ్ఞాన వేదిక ఆధ్వ ర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని పాత కెటిదొడ్డి గ్రామంలో ఆంజనేయస్వామి గుడి పక్కన దగ్గర వేదిక నిర్మించి 6వ తేదీ శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున శ్రీకృష్ణ ప్రతిమను కొలువు దీర్చి 8 రోజులు నిత్య పూజలు చేసి 8వ రోజు బుధవారం శ్రీకృష్ణస్వామి ఊరేగింపు కార్య క్రమం ఘనంగా జరిగింది. మధ్యాహ్నం2గం.లనుండి సాయంత్రం5గం.ల వరకు ఊరేగిం పుజరిగింది. (నేటి ఊరేగింపు కార్యక్రమంతో వేడుకలు ముగిశాయి) ఊరేగింపు ముఖ్య ఉద్దేశం దేవుడేమనిషిగా అవతరించి మనిషిగాజన్మిస్తేఆయనను భగవంతుడు అని అంటాము. అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలని వారందరికి ఎరుక పరచుటకు ఈ ఊరేగింపు కార్యక్రమం చేస్తున్నామని ప్రబోధ సేవా సమితి సభ్యుల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన సేవా సమితి సభ్యులకు గ్రామ ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కెటిదొడ్డి కమిటి అధ్యక్షుడు, సభ్యులు కృష్ణమూర్తి, ప్రసాద్, అంజి, రేణప్ప, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని తెలంగాణ తెలుగు దేశం పార్టీ పిలుపుమేరకు చంద్రాబాబు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివే యాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు నంది మల్ల అశోక్ డిమాండ్ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ బుధవారం గాంధి విగ్రహం ఎదుట టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 9 ఏండ్లు సీఎంగా,14 ఏండ్లు ప్రతిపక్ష నేతగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కృషి చేసి జాతీయ నాయకుడిగా పేరు తెచ్చుకున్న నాయుడిపై అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తుసమన్నారు.స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రూ.370 కోట్లు వెచ్చింది2 లక్షల 13 వేల మందికి శిక్షణ ఇప్పించి 72 వేల మందికి ఉపాధి కలిపించిన ఘనత చంద్రబాబు నాయుడుదని తెలి పారు.రూ.118 కోట్ల అవినీతికి పాల్పడ్డారని చంద్రబాబు పై అక్రమాకేసులు పెట్టడం విడ్డురంగా ఉందని విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు సభ లకు వస్తున్న ప్రజాస్పందన,అపూర్వ ఆదరణ ,లోకేష్ పాదయాత్ర విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేని సీఎం జగన్ అక్రమ అరెస్టులకు పాలుపడుతున్నారని ఎత్తివేయాలి డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటయ్య యాదవ్,నందిమల్ల శారదా,రవి యాదవ్, కిశోర్ కుమార్ రెడ్డి,దస్తగిరి,నందిమల్ల, రమేష్,ఎం.డి.గౌస్, ఫజల్,వహీద్, ఖాదర్, బాలరాజు,ఆవులశ్రీను,నగన్నాయాదవ్,యాదయ్య,శంకర్‌అనిల్,బాలునాయుడు,బాలరాజు,రసూల్,బాలయ్య,ప్రజాసంఘాల అధ్యక్షులు గంధం,నాగరాజు పాల్గొని సంఘీభావం తెలిపారు.

కొనసాగుతున్న శ్రీరంగనాయకస్వామి ఉత్సవాలు

రంగనాయకస్వామి వారి పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు

దేవరకద్ర,ఆగస్టు 13 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం వెంకటాయపల్లి శ్రీ రంగనాయకస్వామి పల్లకిసేవ పూజా కార్ యక్రమాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.వెంకటాయపల్లిలో గ్రామ ఊరగుట్టపై వెలసిన శ్రీ రంగనాయకస్వామి ఉత్సవాలు ఈ నెల 12న ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శోభాయమానంగా అలంకరించిన పల్లకిలో స్వామి వారిని గుట్టపై నుండి గ్రామ పురవీధుల గూండా ఊరేగించారు.పురోహితుల వేధ మంత్రాలు,సన్నాయి వాయిద్యాల మద్య స్వామి వారి పల్లకిసేవ ముం దుకు కదిలింది. పల్లకి సేవ అనంతరం స్వామి వారిని మళ్ళీ గుట్టపైకి తీసుకవచ్చి పూజారి పరమేశ్వర్‌స్వామి అధ్వర్యంలో పలు పూజలు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు రథోత్సవం: దేవరకద్ర మండలం వెంకటాయపల్లి శ్రీ రంగ నాయకస్వామి వారి ఉత్సవాలలోని ప్రదాన ఘట్టమైన రథోత్సవాన్ని గురువారం అర్ధరాత్రి అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. దీనికి గాను స్వామి వారి రథానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. అలాగే దేవస్థానాన్ని కూడ వెల్లవేసి రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభా యమానంగా అలంకరించారు. రథోత్సవం రోజు స్వామి వారిని దేవ స్థానం నుండి గ్రామంలోని రచ్చకట్ట వరకు సన్నాయి,బ్యాండు వాయి ధ్యాలు, భక్తుల హరినామశ్చరణల మద్య ఊరేగిస్తారు. అక్కడ స్వామి వారికి వేపచెట్టు కింద ప్రత్యేక పూజలు చేస్తారు.అక్కడే స్వామి వారి మహామంగళహారతినిదర్శనార్థం ప్రజలకుచూయిస్తారు. అనంతరం అక్కడి నుండి మళ్ళీ స్వామి వారిని రథం పై దేవస్థానం వరకు తీసుకవ స్తారు. ఈకార్యక్రమానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

రక్తదాన శిబిరం విజయవంతం

-ద మిషన్ సంస్థను ప్రశంసించిన కలెక్టర్

రక్తదానం చేసిన యువతీని అభినందిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబం ర్13 ప్రభాతవార్త: మనమిచ్చే రక్తం మరొకరి జీవితాన్ని నిలబెడుతోందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉద యకుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో ద మిషన్ సేవ సంస్థ ఏర్పాటు చేసిన రక్తదాన శిబి రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ద మిషన్ సేవ సంస్థను స్థాపించి ఎందరో యువతీ యువకులకు మార్గ నిర్దేశం చేసిన ఎక్సైజ్ సీఐ ఏడు కొండలకు అభినందనలు తెలిపారు. లో మిషన్ సంస్థ ద్వారా జిల్లాలోని నిరుద్యోగులకు ఉచితంగా అన్ని ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇచ్చి ప్రొత్సహించడం సంతోషకరమని తెలిపారు. తనను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రం నలుమూలలనుంచి యువతీ,యువకులు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ పొంది లబ్ధి పొందాలని తెలిపారు. ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు ఆదర్శంగా తీసుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు యువత ముందుకు రావాలని కోరా రు. అనంతరం రక్తాన్ని దానం చేసిన యువతీ, యువకులను శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఈఎస్ ఫయాజుద్దిన్, డీసీ దత్తు రాజుగౌడ్, ఏఈఎస్ సుధాకర్, అధికారులు తదితరులు ఉన్నారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేశ్

దేవరకద్ర,సెప్టెంబరు13 ప్రభాతవార్త: శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరు పోలీ సులకు సహకరించాలని ఎస్ఐ వెంకటేశ్ కోరారు. దేవరకద్ర పోలీస్‌స్టేషన్‌లో బుధవారం శాంతికమిటీ సమావేశాన్ని నిర్వహించారు.వినాయక ఉత్సవాలు, మిలాదున్ నబి వేడుకల సందర్భంగా ఇరు వర్గాల పెద్దలతో పోలీసులు ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ వెంకటేశ్ ప్రసంగించారు.వినాయక చవితి సందర్భంగా ఎవరు కూడ బల వంతపు చందాలను వసూలు చేయరాదన్నారు.శాంతియుత వాతవరణంలో, సామరస్యపూర్వకంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఎస్ఐ సూచిం చారు.డీజేలకు ఎట్టిపరిస్థితులతో అనుమతి లేదన్నారు.ఒకవేళ నిబందనలను ఉల్లఘించి డీజేలు వాడితే వారిపై ఖచ్చితంగా చట్టప్రకారం తగు చర్యలు తీసు కొంటామన్నారు.ఈ విషయంలో మండల ప్రజలు పోలీసులకు సహకరిం చాలనిఎస్ఐ వెంకటేశ్‌కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు ఆప్ మద్దతు

భూత్పూర్,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 11నుంచి భూత్పూర్ ఎంపీడీఓ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఉద్యోగుల సమ్మెకు ఆమ్ ఆద్మి పార్టీ(ఆప్) దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి గడ్డం ఎల్లప్ప బుధవారం తన సంపూర్ణ మద్దతు తెల్పడంతో పాటు కొంత సేపు సమ్మెలో పాల్గొ ని అంగన్‌వాడీలకు తన సంపూర్ణ మద్దతు తెలిపారు.అంగన్‌వాడీ యూనియన్ సభ్యులుకవిత, గౌసియాబేగం, పుష్పలత,రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి తాము చేస్తున్న న్యాయపోరాటానికి ఇరత పార్టీలు తమ సంపూర్ణ మద్దతు తెల్పాలని కోరారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్13 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బీఆర్ఎస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలు అవలంభిస్తున్న ధోరణి నచ్చకనే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం పట్టని కాంగ్రెస్ పార్టీలో మేము ఉండమని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతు న్న సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. పార్టీలో చేరినవారు ఏ.నాగరాజు,సి.సాయికుమార్, పి.సురేష్, కె.వెంకటేష్, సి.శివ,సి.శంకర్‌తో పాటుపలువురు పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్య దర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌కు ఘన సన్మానం

జస్టిస్ జి.చంద్రయ్య, జస్టిస్.పి.నారాయణలను సన్మానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మానవ హక్కులపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావిచ్చేసిన తెలంగాణ రాష్ట్రమానవ హ్కుల కమి షన్ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య, జస్టిస్. పి.నారాయణలను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు తన స్వగృహ్వానికి ఆహ్వానించారు. అనంతరం రైస్ మిల్లర్స్ తరుపున జస్టిస్ జి.చంద్రయ్య, జస్టిస్.పి.నారాయణలను శాలువాలతో ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో కలిమిచెర్ల రమేష్, గోవింద్ శ్రీని వాస్,దర్శి సాయిరాజు,గంధంప్రసాద్, బాలకృష్ణ, పాపిశెట్టి శ్రీనివా స్ తదితరులు ఉన్నారు.

మాకు న్యాయం చేయండి

మక్తల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం తరపున ఎమ్మెల్యే చిట్టె రామ్మోహన్‌రెడ్డికి తమను రెగ్యుల రైజ్ చేయాలని,ఉద్యోగ భద్రత ఇవ్వాలని మహిళలకు జీతంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామ కాలలో వెయిటేజీ కల్పించాలని, ఇతర న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం దృష్టికి సమస్యను తీసుకువెళ్లి నావంతు పూర్తిగా కృషి చేస్తానని తెలిపారు. జెఎసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లాగౌడ్, అల్తాఫ్ హుసేన్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినం దుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్‌గౌడ్, నారాయణ, నరేష్‌గౌడ్, శివకుమార్, అరుణ, పరిమళ, అమిన్‌రెడ్డి, నగేష్, రాంరెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వైసీపి, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

భూత్పూర్,సెప్టెంబర్13,ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ,కాంగ్రెస్,బీజేపిలకు చెంది న దాదాపు 100మంది నాయకులు,కార్యకర్తలు బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే ఆల క్యాంపు కార్యా లయం అన్నాసాగర్‌కు చేరుకుని బీఆర్ఎస్‌లో చేరారు.వీనికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వైఎస్సార్‌సీపీకి చెంది న మహేష్,భాస్కర్ బీజేపీకి చెందిన చింటూ, వెంకటేష్, భానుప్రకాష్, శ్రీశైలం,వంశీలు,కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆర్టీసీ పాషా, బురాన్, షిరాజ్, అల్తాఫ్,ముస్తాఖ్‌తో పాటు వంది మంది యువకులు,కార్యకర్తలు తమ పార్టీ బీఆర్ఎస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే ఆల తెలిపారు.సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల వల్ల ఆకర్శితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఆల స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ముడా డైరెక్టర్ మూస సాయిలు,కౌన్సిలర్లు రామ్మృష్ణ, బాలకోటితో పాటు కోఆప్షన్ సభ్యులుఅజీజ్,జాకీర్ పార్టీనాయకులు మ

ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే ఆల

మూసాపేట, సెప్టెంబరు13 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రూ.2,50,000ల విలువ గల ఎల్ఓసిను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రిలో మూసాపేట మండల కేంద్రానికి చెందిన తిరుమల సాగర్ భర్త ఆంజనేయులు చికిత్స నిమిత్తం రూ.2,50,000 విలువ గల ఎల్ఓసి కాపీని బాధిత కుటుంబ సభ్యుకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, మండల కో ఆప్షన్ ఎండి జమీర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహయాదవ్, కోట్ల రవి, దాసరిపల్లి రవి, చిరంజీవి పాల్గొన్నారు.

మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు సన్మానం

అలంపూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వడ్డేపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆర్ఎస్ కరుణ సూరిని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ వడ్డేపల్లి మండలంలోని కొంత మది టిబి వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని వారికి ఆరు నెలలకు సరిపడా పౌష్టికాహారం అందించినందుకు గాను నిక్షయమిత్ర అవార్డును అందజేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఒకవైపు సేవలందిస్తూ మరోవైపు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న వడ్డేపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కి అప్రిసియేషన్ పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా డిఎంహెచ్ఓ, డిప్యూటి డిఎంహెచ్ఓ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తైక్వాండో విద్యార్థులకు మెడల్స్ అందజేత

ధరూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని సత్తాచాటి మెడల్స్ గెలుచుకోవడం జరిగింది. స్టేట్ తైక్వాండో జనరల్ సెక్రెటరీ మాస్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో గద్వాల ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించారు. అయితే వీరికి బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి ప్రశంసా పత్రాలు అందజేసి మెడల్స్ బహూకరించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ చాటి పాఠశాల ప్రతిష్టను ఇనుమడింపజేయాలని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అలాగే కోచ్‌రసీదును కూడా అభినందించారు. కార్యక్రమంలో పీఈటి శ్రీనివాసులు, ఎస్జీఎఫ్ ఛైర్మన్‌జితెందర్, పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణిత మేళాను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలో సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమానికి కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హాజరై తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత విజ్ఞాన ప్రదర్శనలతో నేటి విద్యార్థులు విజ్ఞాన పరంగా నైపుణ్యాలను, మెళుకవలను నేర్చుకోవడానికి ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ రాష్ట్ర ప్రదర్శనలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. తన వంతు సహాయంగా రూ.40వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని శాలువాలతో సన్మానించి మెమెంటోను బహుకరించారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి, శంకర్, మురళీధర్‌రెడ్డి, పూర్వవిద్యార్థులు సందీప్, ఉదయ్, వివిధ జిల్లాల విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మహాసభకు భారీగా తరలిరండి

వీపనగండ్ల,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: వీపనగండ్ల మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణ గౌడ్ ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,రైతు బంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.ఈ నెల 16వ తారీఖున పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల వెటరన్ ప్రాజెక్టు శంకుస్థాపన కోసం వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మహాసభకు మండలంలోని ప్రతి గ్రామంలో నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ ప్రాజెక్టు పాలమూరు ప్రజల కొల్లాపూర్ ప్రజల కల అని,ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని రైతుల కోసం ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని,రైతుల కోసం రైతుబంధు రైతు భీమా ఉండే సంక్షేమ పథకాలు అమలు చేశారని,లక్ష రూపాయల లోపు బ్యాంకులో అప్పుఉన్న రైతులకు రుణమాఫీ చేశారని అందుకే తెలంగాణ ప్రభుత్వం అరవారు అన్నారు. రైతులు మహిళలు భారీ సంఖ్యలో సహిరంగ సభకు తరలిరావాలని వారు ప్రజలకు కోరారు.ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలుమహాసభకుప్రజలకుభారీగాసమీకరించాలనికార్యకర్తలను సూచించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన దోర్నాల గ్రామ మాజీ సర్పంచ్, గ్రామస్తులు

ధరూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని జడ్పీ ఛైర్‌పర్సన్ కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని దోర్నాల గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ గోవిందు, బద్రి, తిప్పన్న, ఈశ్వరన్న, కృష్ణ, చంద్రశేఖర్, నల్లన్న, బతుకన్న, కర్రెన్న, నరసన్న, విశ్వనాథ్ తదితరులను సరితమ్మ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గట్టు కృష్ణమూర్తి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, వెంకటస్వామిగౌడ్ ఉన్నారు.

పండుగలను మతసామరస్యంగా జరుపుకోవాలి

నారాయపేట ప్రతినిధి, సెప్టెంబరు13 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం పట్టణ కేంద్రంలో వట్టెం రవి కన్వెన్షన్ హాల్‌లో సిఐ రామ్‌లాల్ ఆధ్వర్యంలో గణేష్ మంటప నిర్వాహకులతో హిందూ, ముస్లిం మత పెద్దలందరితో శాంతి సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో 28,29వ తేదీలలో పట్టణంలో గణేష్ నిమజ్జనం ఉన్నందున ముస్లిం కమిటి సభ్యులు, మత పెద్దలు, అక్టోబర్ 1న మిలాద్ ఉన్ నబి పండగ జరుపుకోవడం జరుగుతుందని ఏకగ్రీవంగా తీర్మానించి పోలీసులకు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ కె. సత్యనారాయణ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగలు ఉన్నందున హిందూ,ముస్లిం ప్రజలంతా కులమతాలకతీతంగా మతసామరస్యంగా పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పూర్తి బందోబస్తు ఏర్పాట్లుచేయడం జరుగుతుందని సిసికెమెరాల నిఘానీడలో ఉత్సవాలు జరుగుతాయని, సోషల్ మీడియాలో ఇతర మతాలను కించపరిచే పోస్టులు చేయరాదని వారు పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలుతీసుకోవడం హెచ్చరించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఎస్సై పర్వతాలు, గణేష మంటప నిర్వాహకులు, హిందూ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

కొత్త మండల ఏర్పాటు కోసం భవనాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

ఇటిక్యాల, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కొత్తగా ఎర్రవల్లి మండలాన్ని ఏర్పాటు చేస్తూ జీఓ విడుదల చేసింది. అందుకు అనుగుణంగా కొత్త ఎర్రవల్లి మండల ఏర్పాటు కొరకు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు ఎర్రవల్లి చౌరస్తాలోని ఐదుచోట్ల ప్రభుత్వ కార్యాలయాల భవనాలను పరిశీలించారు. మంగళవారం కొత్త ఎర్రవల్లి మండల సాధన కమిటి నాయకులు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని కలిసి మండలం ఏర్పాటులో భాగంగా ప్రజలకు సౌకర్యంగా ఉండేలా కొన్ని ప్రభుత్వ భవనాలు ఉన్నాయని సూచించగా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు ఎర్రవల్లికి చేరుకుని బిసి కమ్యూనిటీ హాలు, పశువైద్య భవనము, ఇండోర్ స్టేడియం పక్కన ఉన్న గ్రీన్ ఫీల్డ్ స్టేడియం పదవ బెటాలియన్‌లో ఉన్న భవనము, పుటాన్‌దొడ్డి సింగిల్ విండో కార్యాలయంలో ఉన్నభవనాన్ని వారు పరిశీలించారు. మండల ఏర్పాటు కోసం పరిశీలించిన భవనాల నివేదికను జిల్లా కలెక్టర్‌కు వివరించినట్లు జెసి తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో సొసైటీ ద్వారా తెలంగాణ ప్రభుత్వం రైతులకు 1 లక్ష రూపాయల రుణమాఫీని అందరికి మంజూరు అయిందా లేదా అని సీఈఓ శ్రీనివాస్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్‌ను ఆర్డీఓగా పదోన్నతి పొందిన సుబ్రహ్మణ్యంను ఎర్రవల్లి సర్పంచ్ రవి సన్మానించారు. వీరి వెంట కలెక్టర్ కార్యాలయ ఏఓ భద్రప్ప, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం విజయవంతం చేయాలి

బిఆర్ఎస్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలి : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

ఉప్పునుంతల, సెప్టెంబరు13 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కార్యకర్తలు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఎలక్షన్ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీలు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గడప గడప తిరుగుతూ కాంగ్రెస్ చేసిన కార్యక్రమాలను రాబోయే రోజుల్లో పార్టీ చేయబోయే పథకాలపై ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ బిఆర్ఎస్ చేస్తున్న వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. బూత్‌కమిటిలు గ్రామస్థాయిలో ఓటరు లిస్టులో ఉన్న పేర్లను పరిశీలించి తారుమారు చేసిన వెంటనే ఎన్నికల అధికా దృష్టికి తీసుకువెళ్లాలని పారీన కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా ఈనెల 17న జరగబోయే విజయభేరి గర్జన సభ విజయవంతం చేయాలని కోరుతూ ప్రతిపల్లెనుంచి కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఎంసి సెక్రెటరీ పివి మోహన్, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్, విజయభేరి అసెంబ్లీ ఇంచార్జి యెన్నం జంగంరెడ్డి, ఉప్పునుంతల, అచ్చంపేట బల్మూరు మండలపార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, అడపాల గోపాల్‌రెడ్డి,మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు వేముల నరసింహారావు, కంసానిపల్లి ఎంపిటిసి అనురాధ రఘుపతిరెడ్డి, కొత్త చిన్నజంగిరెడ్డి సూరం నారాయణరెడ్డి,బిసిసెల్ మండల యువ నాయకుడు మడ్డి తిరుపతయ్యగౌడ్, యువజన కాంగ్రెస్‌మండల ఇంఛార్జిశేఖర్‌గౌడ్,వెల్టూరి రేణయ్య, నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటిలో అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

టిడిపి జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్

మహ్మదాబాద్, సెప్టెంబరు13 ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టిడిపి తోటే సాధ్యమవుతుందని టిడిపి జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్ అన్నారు.బుధవారం ఉమ్మడి గండీడ్ మండలంలోని దేశాయిపల్లి గేటు బుధవారంటిడిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాసాని వీరేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ పార్టీలో ఉన్న వారికే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే అనుచరులకే దళితబంధు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పరిగి నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. బడుగు,బలహీన వర్గాలు వృద్ధి లక్ష్యంగా గుర్తింపు టిడిపితోనే సాధ్యమని, అవకాశం కల్పిస్తే నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపెడతానని అన్నారు. ప్రసంగం మధ్యలో చంద్రబాబును తక్షణం విడుదల చేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఇతర

మాట్లాడుతున్న టిడిపి జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్

పార్టీల నుండి నాయకులుటిడిపిలో చేరగా కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో గండీడ్, మహ్మదాబాద్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య,నర్సింలు, నాయకులు ముకుందం, చంద్రయ్య, అనురాధ, సునిత తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి

-రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య

కల్వకుర్తి, సెప్టెంబర్13 ప్రభాతవార్త: కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన మానవ హక్కులపై అవగాహన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య, జస్టిస్ పి.నారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులు అప్యాయంగా పలుకరిస్తూ వారితో ముచ్చటించారు. అనంతరం కళాశాల గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. జస్టీస్ చంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు ప్రాథమిక హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ తగు న్యాయం జరిగేలా మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, మానవ హక్కుల పరిరక్షణ సమితి కల్వకుర్తి ఇన్‌చార్జి

సమావేశంలో మాట్లాడుతున్న జస్టీస్ చంద్రయ్య

గోవింద్ శ్రీనివాసులు, కలిమిచెర్ల రమేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు సదానందంగౌడ్, భీమేష్, రాజేష్, మల్లేష్, రమాకాంత్, పంశురాం, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

సమ్మెకు మద్దతు తెలిపిన బిజెపి అసెంబ్లీ ఇంఛార్జి డా. మధుసూదన్‌యాదవ్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు13 ప్రభాతవార్త: అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని బిజెపి జడ్చర్ల నియోజకవర్గం ఇంఛార్జి మధుసూదన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గత మూడు రోజులుగా అంగన్‌వాడి ఉద్యోగులు చేపడుతున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అంగన్‌వాడి ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడి ఉద్యోగులు అడుగుతున్న న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేని పక్షాన భారతీయ జనతా పార్టీ తరపున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. చేతగాని చేవలేని ఈ దద్దమ్మ ప్రభుత్వాన్ని గద్దెదించే సమయం ఆసన్నమైందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సామల నాగరాజు, కౌన్సలర్ కుమ్మరి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు, రాజశేఖర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు అనంతకిషన్, బిజెవైఎం జిల్లా ప్రధాన

సమ్మెకు మద్దతుగా మాట్లాడుతున్న మధుసూదన్ యాదవ్

కార్యదర్శి ఆంజనేయులు,మహిళా మోర్చాజిల్లా ప్రధాన కార్యదర్శి సాహితి రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, మహిళా నాయకురాలుఅంజలి,టౌన్‌ఉపాధ్యక్షులు మల్లేష్, డోజర్ శివ నవీన్‌చారి పాల్గొన్నారు.

హలో మాల.. ఛలో ఢిల్లీ కరపత్రాలు ఆవిష్కరణ

మూసాపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త: మూసాపేట మండల పరిధిలోని సంకల్‌మద్ది అంబేద్కర్ విగ్రహం దగ్గర హలో మాట ఛలో ఢిల్లీ కరపత్రాలు ఆవిష్కరించారు. మాల మహానాడు ఉమ్మడి జిల్లా కార్యదర్శి పోల్కంపల్లి నాగయ్య మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాడం బాలరాజు మాలమహానాడు మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కానుగడ్డ యాదయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర హలో మాల చలో ఢిల్లీ కరపత్రాలుబుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణకు వ్యతిరేకంగా జంతర్ మంతర్ న్యూఢిల్లీ వద్ద ఈనెల 19 నుండి 22 వరకు మహాధర్నా, నిరసన ప్రసవాలు చేపడుతున్నామని ఈ ధర్నాలలో తెలుగు రాష్ట్రాల్లోని మాలలు ఉప కులాలు లక్షలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అనంతరం మాల మహానాడు మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డబ్బా రాములు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి పోల్కంపల్లి నాగయ్య, ఉమ్మడి జిల్లా సహాయకార్యదర్శి గోకం చెన్నయ్య ఆధ్వర్యంలో సంకలమద్ది గ్రామానికి

ఛలో ఢిల్లీ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెందిన బెడద యాదయ్యను మూసాపేట మండల మాల మహానాడు అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాల మహానాడు ఉమ్మడి జిల్లా కార్యదర్శి పోల్కంపల్లి యాదయ్య,మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కడెం బాలరాజు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కనుగడ్డ యాదయ్య, మూసాపేట మండల అధ్యక్షులు చరణ్, ప్రవీణ్‌కుమార్, మూలె గణేష్, దండు చంద్రయ్య పాల్గొన్నారు.

విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలి

యువత ఎదుగుదలకు నా ప్రోత్సాహం ఉంటుంది : వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నేత మేఘారెడ్డి

వనపర్తి క్రైం,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నేత మేఘా రెడ్డి ఆకాంక్షించారు. వనపర్తి జిల్లా,పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లీ గ్రామానికి చెందిన బొల్లి నరసింహ,బొల్లి ఇందిరమ్మ దంపతుల కూతురు మక్ష కావ్య ఇటీవలే ఎంబీబీఎస్ సీటు సాధించిన సాధించింది.బుధవారం విద్యార్థిని కళాశాల మొదటి ఫీజ్ కోసం ఆయన తన సొంత ఖర్చుల నిమిత్తం రూ.27 వేల ఆర్థిక సహాయం అందజేసి శాలువాతో ఘనంగా సన్మాంచిన అభినందించారు.నీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యతులో ఉన్నత చదువుల కొరకు నా వంతు సహాయం ఉంటుందని భరోసా కల్పించారు.వనపర్తి నియోజవర్గంలోని యువత అన్ని రంగాలలో రాణించాలని,వారి ఎదుగుదలకు నా ప్రోత్సహం ఎల్లప్పుడు ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రామం కాంగ్రెస్ పార్టీ బృందం కష్టాలలో ఉన్నవారిని ఆదుకుం

ఎంబీబీఎస్ విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందిస్తున్న కాంగ్రెస్ నేత మేఘారెడ్డి

టున్న మేఘా రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గంధం రాముడు,మండల ఎస్సీ సేల్ అధ్యక్షుడు గంధం భానుచంధర్,మంగలిభాస్కర్,నాయుడు,సోమగౌడ్,రవీందర్ యాదవ్,జైపాల్ రెడ్డి,గంధంసాయి ప్రసద్,గంధంరాజు,గంధంశేఖర్ రాజేష్ తదితరులున్నారు.

రేపు మహబూబ్‌నగర్‌కు ఓటరు జాబితా పరిశీలకురాలు రాక

- నూతన కలెక్టరేట్‌లో రాజాకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనున్న భారతిలక్పతినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: ఎన్నికల సంఘం ద్వారా ఓటరు జాబితా జిల్లా పరిశీలకురాలిగా నియమించబడిన రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ సెక్రెటరీ భారతిలక్పతినాయక్ శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ జి రవినాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 15న ఉదయం 10గంటలకు సమీకృత జిల్లా అధికారుల కార్యాలయం భవన సముదాయంలోని సమావేశ మందిరంలో కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితా సవరణలో భాగంగా మార్పులు, చేర్పులు, ఓటరు అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై ఆమె గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలతో సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రతి నియోజకవర్గం నుంచి ఈఆర్‌వో, ఇద్దరు ఏఈఆర్‌వోలు, 100మంది బీఎల్‌వోలు హాజరుకావాలని ఆయన కోరారు.

పాలమూరు నీటిని కళశాలలో తెచ్చి చెరువుల్లో చల్లాలి

● రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 13 ప్రభాతవార్త: ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నార్లాపూర్ వద్ద పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుండి కార్యక్రమాన్ని హాజరయ్యే రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు,కళాశాలతో కృష్ణమ్మ నీటిని తెచ్చి నియోజకవర్గంలోని అన్ని చెరువులు, గ్రామాలలోని దేవాయాలలో చల్లాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో అధికారులు, నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులతో నియోజకవర్గం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి వెళ్లేవారి ఏర్పాట్ల విషయమై చర్చించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని పలు గ్రామాలు, పట్టణాలు లబ్ది పొందుతున్నందున ప్రతి గ్రామం, పట్టణం నుండి మహిళలు,రైతులు,ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే వారికి కళశాల ద్వారా కృష్ణమ్మ నీటిని అందిస్తామని వాటిని ఆయా గ్రామాల చెరువులలో చల్లటమే కాకుండా దేవాలయాలలో ఉంచి పూజలు చేయాలని కోరారు. సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, ఎంప